## కోనేరు శశాంక్‌కు స్వాగతం పలుకుతున్న భాజపా నాయకులు



**కోటగిరి, డిసెంబర్ 15 (ఆంధ్ర ప్రభ)**

ఇటీవల భారతీయ జనతా పార్టీలో చేరిన ఎన్నారై కోనేరు శశాంక్ కు మండల భాజపా నాయకులు కార్యకర్తలు అందరూ కలిసి బాన సంచరణ కాలుస్తూ బైక్ ర్యాలీతో పెద్ద ఎత్తున ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా ఆయన బస్టాండ్ ఆవరణలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం గుడిమెట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ.. కోటగిరిమండల పరిధిలో ని ఎత్తోండా క్యాంప్ గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ కోనేరు శశాంక్ ఇటీవల భారతీయ జనతా పార్టీలో చేరడం మాకు ఎంతో గర్వకారణం అన్నారు. అనంతరం ఆయనకు శాలతో సత్కరిం చారు అభినందనలు తెలియజేసారు. ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షుడు వేముల నవీన్, జిల్లా ఉపాధ్యక్షురాలు శ్యామల కులకర్ణి, జగదీష్, శివ శంకర్, ఎడ్డెడి రాజు,సాయిలు మామిడి శీను,నాలోళ్ల సాయిలు దుబాస్ మహేష్ రాజ గౌడ్ తదితరులు ఉన్నారు.

## మైనార్టీలపై కాంగ్రెస్ చిన్నచూపు



**బాల్కొండ,డిసెంబర్ 15 (ఆంధ్రప్రభ)**

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది గడు స్తున్నా మైనారిటీలకు మంత్రి పదవి ఇవ్వకుం డా మైనార్టీలపై చిన్న చూపు చూస్తోందని బాల్కొండ మాజీ కోఆప్షన్ మెంబర్, బీఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు యం.ఎ షాహిద్ ఆదివారం ఒక ప్రకటనలో ఎద్దేవాచేశారు. మైనార్టీలకు ప్రాధాన్యత ఇచ్చిన కేసీఆర్ రెండు దఫాలుగా మహమూద్ అలీకి కేబినెట్ లో డిప్యూటీ సీఎం తో పాటు హెూంశాఖ కల్పించారని గుర్తు చేశారు.ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.

## జాతీయ వాలీబాల్ జట్టుకు ముషీర్ నగర్ వ్యక్తి ఎంపిక




ఎంపికైన యువకుని ముఖచిత్రం

**సిరికొండ, డిసెంబర్ 15 (ఆంధ్రప్రభ)**

కేరళలో నిర్వహించనున్న వాలీబాల్ జాతీయ జట్టుకు ఎంపికైనట్లు. సిరికొండ మండలం ముషీర్ నగర్ గ్రామానికి చెందిన బట్టు ఆనంద్ తెలిపాడు. తాను జిల్లా కేంద్రంలోని గిరిరాజ్ డిగ్రీ కాలేజీలో చదువు కుంటున్నట్లు యువకుడు చెప్పాడు. ముషీర్ నగర్ గ్రామ యువకుడు జాతీయ వాలీబాల్ జట్టుకు ఎంపి క కావడం పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.

## తాళం వేసిన ఇంట్లో చోరీ



**మాక్లూర్ డిసెంబర్ 15 ( ఆంధ్రప్రభ)**

మండల పరిధిలోని కల్లెడ గ్రామంలో తాళం వేసిన ఇంట్లో శనివారం అర్ధరాత్రి చోరీ జరిగింది. స్థానికులు తెలిపిన కథనం ప్రకారం భజన మండలి గంగు అనే మహిళ ఇంట్లోకి గుర్తుతెలియని దుండగులు ప్రవేశించి ఇంటి తాళాలను పగులగొట్టి తులంన్నర వెండి, రూ. 16 వేల నగదున ఎత్తుకెళ్లారు.

## గంగమ్మ గుడికి గ్రానైడ్ వితరణ

**బిబిపేట, డిసెంబర్ 15 (ఆంధ్రప్రభ)**

బిబిపేట మండల కేంద్రం లోని గంగమ్మ గుడికి కామారెడ్డి శాసనసభ్యులు కాటిపల్లి వెంకటరమణా రెడ్డి గ్రానైట్‌ని వితరణ చేశా రు. గత ఏడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు గంగమ్మ గుడికి కావలసిన గ్రానైట్ నీ ఇచ్చారన్నారు. ఈ సందర్భంగా గంగపుత్ర కులస్తులు కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు .ఈ కార్యక్రమంలో బిబిపేట బిజెపి మండల నాయకులు, బిబిపేట గంగపుత్ర సంఘ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



# అంగరంగ వైభవంగా శ్రీ జగదాంబ మాత విగ్రహ ప్రతిష్టాపన

**ఇందల్వాయి డిసెంబర్ 15 (ఆంధ్రప్రభ)**

అంగరంగ వైభవంగా ఇందల్వాయి మండలంలోని గంగారం తండాలో ఆదివారం శ్రీ జగదాంబ మాత విగ్రహ ప్రతిష్టాపన మహెూత్సవం ఘనంగా నిర్వహించారు. పార్టీలకు అతీతంగా నిర్వహించిన విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి వివిధ గ్రామాలకు చెందిన గిరిజనులు. గిరిజన పూజారులు. భారీ సంఖ్యలో హాజరయ్యారు. ఆలయ కమిటీ చైర్మన్ మోజీరాం నాయక్. మాజీ సర్పంచ్ బలరాం నాయ క్. తాండ నాయక్ సబ్ గణేష్ నాయక్. మోహన్ నాయక్. ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విగ్రహ ప్రతిష్టాపన మహెూత్సవాన్ని ఘనంగా నిర్వహిం చారు. సేవాలాల్ మహారాజ్ అడుగుజాడల్లో ప్రతి గిరిజన వ్యక్తి వెళ్లాలని ఆలయ కమిటీ చైర్మన్ మోజీ రామ్ నాయక్ పిలుపునిచ్చారు. ఎన్నో దశాబ్దాల క్రితం తండాలో జగదంబ మాత ఆలయం నిర్మించా లని సంకల్పించిన అని వార్య కారణాలవల్ల నిర్మించ లేకపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. గంగారం తండా పరిధిలో నూతన శ్రీ జగదంబ మాత ఆలయం నిర్మించడం ఎంతో ఆనందంగా ఉందన్నా రు. గుడి నిర్మాణంలో తండాకు చెందిన ప్రభుత్వ ఉద్యోగుల కృషి అభినందనీయమన్నారు. పిర్సింగ్ నాయక్. శంకర్ నాయక్. ప్రతాప్. హరిలాల్. తదిత రుల కృషితో ఆలయ నిర్మాణం చేపట్టడం జరిగింద న్నారు. తండాలోని ప్రతి ఒక్కరు కృషివల్లే ఈ దేవా లయం నిర్మించామని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. తాండ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు కృషి చేసిన సందర్భంగా వారందరికీ ఆలయ కమిటీ తరఫున. గంగారం తండా తరఫున ప్రత్యేక కృతజ్ఞ తలు తెలిపారు. విగ్రహ ప్రతిష్టాపన అనంతరం భక్తులందరికీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ మోజీరాం నాయక్. కోశాధికారి దేవి సింగ్ నాయక్. తాండ పెద్దమనిషి గణేష్ నాయక్. పి ఆర్ టి యు అసోసి యేట్ అధ్యక్షులు పీర్ సింగ్ నాయక్. మాజీ సర్పంచ్ బలరాం నాయక్. ధూమ నాయక్. గంగాధర్. హరి లాల్. మోహన్ నాయక్. శంకర్ నాయక్. జే.మోహ న్ నాయక్. లక్ష్మణ్ నాయక్. లచ్చిరా నాయక్. తోపాటు వివిధ గ్రామాలకు చెందిన బంజారా సోద రులు. పూజారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న గిరిజనుల దృశ్యం

# హైందవ సంస్కృతిలో దత్త జయంతికి ప్రత్యేక స్థానం

**మన సంస్కృతిని మనం కాపాడుకోవాలి**

**నిజామాబాద్ సాంస్కృతికం డిసెంబర్ 15 (ఆంధ్రప్రభ)**

హైందవ సంస్కృతిలో దత్త జయంతికి ప్రత్యేక స్థానం ఉందని,మంచి సంస్కృతిని నేర్పుతోందని అందుకే దేశవ్యాప్తంగా దత్త జయంతిని హిందువు లంతా ఏకతాటిపై నిలిచి వైభవంగా నిర్వహించడం జరుగుతుందని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్య నారాయణ గుప్త పేర్కొన్నారు. ఆదివారం దత్త పౌర్ణమి జయంతిని పురస్కరించుకొని నగరంలోని వినాయక్ నగర్ సద్గురు దామము ధార్మిక సేవా సంస్థ దత్తాత్రేయుని ఆలయంలో దత్త జయంతి వేడుకలు ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు, శాశ్వత చైర్మన్ ఇప్పకాయల హరిదాసు స్వామీజీ ఆధ్వర్యంలో దత్త జయంతి ఉత్సవాలు కన్నుల పండుగగా నిర్వహించారు. ఉదయం ఏడు గంటలకు గోపూజ, గౌరీ, గణపతిపూజ, స్వస్తి పుణ్యాహవాచనం, రుత్విక్ వర్ణం, మండపారాధన, కలశస్థాపన లతో ప్రారంభ మై అభిషేకం, దత్త యజ్ఞము, సామూహిక కుంకు మార్చన, డోలారోహణం, మహా అన్నదాన కార్య క్రమం తదితర కార్యక్రమాలు ఘనంగా నిర్వహిం చారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అర్బన్ ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధనపాల్ సూర్యనారాయణ మాట్లాడుతూ సమాజం లో గురుని యొక్క ప్రాధాన్యత, చెడు సంస్కృతిని పాలద్రోలాడానికి ఆ దత్తాత్రేయుడు మానవ అవతారంలో త్రిమూర్తి స్వరూపుడిగా ఎంతోమంది ని ఉద్ధరించారని ఆయన అన్నారు. భారతదేశంలో కుటుంబ వ్యవస్థ ఎంతో గొప్పదని కుటుంబ వ్యవస్థను ఆ పరమశివుడు ద్వారా మనము నేర్చుకోవచ్చని ఆయన అన్నారు. అనంతరం అర్బన్ ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. అదేవిధంగా సంతాన ఫలం కోసం హరిదాస్ స్వామీజీ భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. కార్యక్రమంలో సామాజిక సమరసత వేదిక తెలంగాణ కన్వీనర్ అప్పల ప్రసాద్ కార్పొరేటర్ ఉమారాణి ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా అయ్యప్ప మహా పడిపూజ




అయ్యప్ప స్వామికి పాలాభిషేకం చేస్తున్న దృశ్యం

**నందిపేట డిసెంబర్ 15 (ఆంధ్రప్రభ)**

నందిపేట మండల కేంద్రంలోని శక్తి స్వరూపిణి మండపంలో రుషి తూల్య అయ్యప్ప మహా పడిపూజ ఆదివారం ఘనంగా నిర్వహించారు. శ్రావణ్ గురుస్వామి18వ మాలాధారణను పురస్కరించుకొని శశాంక్ గురు స్వామి చేతుల మీదుగా రుసీతుల్య పూజను జరిపించారు. ఈ పూజకు మండలంలోనీ ఆయా గ్రామాల నుండి వచ్చిన అయ్యప్ప మాలాదారుల సమక్షంలో వినాయకుడు సుబ్రహ్మణ్యస్వామి అయ్యప్పస్వామి విగ్రహాలకు గంధము విభూతి పంచఅమృతాలతో అభిషేకం నిర్వహించారు. సందర్భ ంగా స్వాములు ఆలపించిన భక్తి గీతాలు పెటతుల్లి ఆటలు అందరినీ ఆకట్టుకున్నాయి. పూజ అనంతరము శ్రావణ్ స్వామి స్వాములకు భక్తులకు బిక్షను ఏర్పాటు చేశారు.

## సిరికొండలో ఘనంగా మల్లన్న కళ్యాణం



మల్లన్న కల్యాణానికి ముస్తాబాయిన్న ఆలయం

**సిరికొండ, డిసెంబర్ 15 (ఆంధ్రప్రభ)**

గొల్ల, కుర్మల ఆరాధ్య దైవం మల్లన్న దేవుని కళ్యాణం ఆదివారం సిరికొండలోని మల్లన్న దేవుని ఆలయం వద్ద ఘనంగా నిర్వహించారు. మల్లన్న ఉత్సవాల సందర్భంగా ఆలయం వద్ద ఏర్పాటు చేసిన అగ్నిగుండంలో నుంచి భక్తులు నడుచుకుంటు వెళ్లి స్వామి వారికి తమ మొక్కులు చెల్లించుకున్నారు. మల్లన్న ఉత్సవాలకు చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలతో పాటు గొల్ల, కుర్మల బంధువులు ఉత్సవాలకు విచ్చేశారు. మల్లన్న దేవుని కళ్యాణం తిలకించడానికి విచ్చేసిన భక్తులకు అన్నసత్రం ఏర్పాటు చేశారు.


**శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్**

నమోదిత కార్యాలయం : 501, సల్‌కాన్ అరుం, జసోలా జిల్లా సెంటర్, కొత్తఢిల్లీ - 110025
సిఐఎన్ : యు65900డిఎల్2020పిఎల్‌సి366027

**వేలం ప్రకటన**

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క దిగువ తెల్పిన రుణగ్రహీతలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంక్ వారి నుండి వారిచే పొందిన బంగారంపై రుణం/లు బ్యాంకు వారిచే జారీచేయబడిన వ్యక్తిగత నోటీసులతో సహా వివిధ డిమాండు మరియు నోటీసులు ఇచ్చినప్పటికీ వారిచే సర్దుబాటు చేయబడ లేదు. రుణగ్రహీతలందరికీ ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంకు వారితో సెక్యూరిటీగా ఉంచిన బంగారు ఆభరణాలు వేలం వేయుటకు నిర్ణయించబడినది మరియు రుణాలు పొందిన శాఖ ఆవరణలలో తదనుగుణంగా 30 డిసెంబరు, 2024న మ॥03.00గం॥లకు వేలం తేదీగా నిర్ణయించబడినది. రుణగ్రహీత లతో సహా అందరు ఖాతాదారులు మరియు యావన్మంది ప్రజలు వేలం యొక్క నియమనిబంధనల ప్రకారం ఈ వేలంలో పాల్గొనగలరు.

| క్ర. సం | శాఖ | ఖాతా నెం. | ఖాతాదారుని పేరు | తండ్రి/ భర్త లేదా భార్య పేరు | చిరునామా | ఖాతా తెరచిన తేది | చెల్లించవలసిన మొత్తం |
|---|---|---|---|---|---|---|---|
| 1. | జూబ్లీహిల్స్ | 103942512669 | పాల్వంచ పి స్వామి | తండ్రి పాల్వంచ సాయిలు | ఇం.నెం. 8-62/1, కుప్రియాల్, సదాశివనగర్, మండలం, నిజామాబాద్, ఆంధ్రప్రదేశ్- 503145 | 13-08-2024 | 206,976.00 |

**వేలం తేది : 30 డిసెంబరు, 2024 న మ॥ 03.00 గం॥లకు**

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం నుండి ఏదేని ఖాతాను తొలగించుట లేదా రద్దు చేయుటకు బ్యాంకు వారు హక్కు కలిగి ఉన్నారు.

సం/- అధీకృత అధికారి, శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్